గవర్నర్‌తో కృష్ణ కుమార్ భేటీ


గవర్నర్‌కు దేవుడి చిత్రపటాన్ని అందజేస్తున్న కృష్ణకుమార్

హైదరాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, కళాకారుడు, రచయిత, సామాజిక వేత్త డా. పెండెం కృష్ణ కుమార్ రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. మంగళవారం రాజ్‌భవన్‌లో జరిగిన సమావేశంలో ఇరువురు పలు అంశాలపై చర్చించారు. కృష్ణ కుమార్ సాధించిన గిన్నిస్ బుక్ రికార్డులు, సేవా కార్యక్రమాలు ఇతర అంశాలపై గవర్నర్ చర్చించారు. స్వచ్ఛ భారత్, టీబీ రహిత సమాజం కోసం ఆయన ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి కొనసాగిస్తున్నారు. తన సొంత నిధులతో వైద్యం, క్లాత్ బ్యాగ్‌ల వాడకం, నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం 32 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు.

జేఎన్ఎఫ్ఏయూకి స్థలం కేటాయించొద్దు!


అంబేడ్కర్ వర్సిటీలో నల్ల బ్యాడ్జీలు, మాస్కులతో నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించిన పది ఎకరాల స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జేఎన్ఎఫ్ఏయూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకుకోవాలని అంబేడ్కర్ వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. అధ్యాపక, అధ్యాపకేతర, ఉద్యోగ సంఘాల నేతలు మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జూబ్లీహిల్స్ వర్సిటీ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు, నల్లని మాస్కులు ధరించి మౌనంగా నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్‌పర్సన్ ప్రొ. పల్లవి కాబ్డే, కన్వీనర్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ మహేష్‌గౌడ్, అధ్యాపకేతర ఉద్యోగ సంఘం నేతలు ఎండీ హబీబుద్దీన్, షబ్బీర్, డా.అవినాష్, డా.రాఘవేందర్, కిషోర్, కుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి

పంజాగుట్ట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): స్పౌజ్ పాయింట్లను వారు దుర్వినియోగం చేశారనే నెపంతో మూడు జిల్లాలలో 12మంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వం సస్పెండ్ చేసిందని, వారిపై ఉన్న సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తి వేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ)రాష్ట్ర అధ్యక్షుడు కల్వదర్శి చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్‌లో పది మంది, వనపర్తి, నల్గొండ జిల్లాల్లో ఒక్కో ప్రధానోపాధ్యాయుడిని ప్రభుత్వం సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు. సాధారణ బదిలీల్లో జిల్లా క్యాడర్ కాకుండా మల్టీ జోన్ వారీగా బదిలీలు పదోన్నతులు ఇవ్వబడ్డాయని, అలాంటప్పుడు వారికి జిల్లా లేదా జోన్ గాని పరిగణలోకి రావాలన్నారు.వారు స్కూల్ పాయింట్ పరిధిలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి వారి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి నియమ నిబంధనలను సరి చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29ని వెంటనే రద్దు చేయాలని కోరారు.

దీపావళి, ఛత్ పండుగలకు 804 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా ఆయా ప్రాంతాలకు వెళ్లొచ్చేందు ప్రయాణికుల సౌకర్యార్థం 804 ప్రత్యేక రైళ్లను నడుపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్యరైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి, ఛత్ పండుగలకు ప్రధానంగా తెలుగు రాష్ట్రాల నుంచి పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బిహార్‌తో పాటు ఉత్తరప్రదేశ్, హరియాణా, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా ఉంటుందని రైల్వే అధికారులు వివరించారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రధాన రైల్వే స్టేషన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ తదితర కేంద్రాల నుంచి షాలిమార్, రక్సాల్, జైపూర్, లాల్‌ఘర్, హిసార్, గోరక్‌పూర్, షిర్డీ, దానాపూర్, నిజాముద్దీన్, కటక్, అగర్తల, సంత్రాగచ్చి తదితర ప్రాంతాలకు అత్యధికంగా రైళ్లను నడుపుతున్నట్టు తెలియజేశారు. ఇతర రాష్ట్రాల్లోని స్టేషన్లకు సైతం ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు పేర్కొన్నారు. మధురై, ఈరోడ్, నాగర్‌కోయిల్, కొల్లాం, బెంగళూరు, పన్వేల్, దాదర్ తదితర ప్రాంతాలకు ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్టు వివరించారు. విజయదశమి సందర్భంగా అక్టోబర్‌లో ఆయా ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చినట్టు తెలిపారు. గత ఏడాది దీపావళి, ఛత్ పండుగ సీజన్‌లో 626 ప్రత్యేక రైళ్లను నడుపగా ఈ ఏడాది మరింత డిమాండ్ పెరగడంతో 804 ప్రత్యేక రైళ్లను నడుపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా నవంబర్ 30వరకు దాదాపు 6,556 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు ఆయన తెలిపారు.

అన్‌రిజర్వ్ కోచ్‌ల్లో ప్రయాణించాలనుకునే వారు జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా తమ టికెట్లను యూ.టీ.ఎస్. మొబైల్ యాప్ ద్వారా కొనుగోలుచేసుకొనే అవకాశం కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు ప్రత్యేక రైళ్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

'దానా' తుఫాన్ ప్రభావంతో 41రైళ్లు రద్దు

- నేటి నుంచి 27వరకు పలుమార్గాల్లో రైళ్ల నిలిపివేత

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): 'దానా' తుఫాన్ ప్రభావంతో తూర్పు కోస్తా, దక్షిణమధ్య రైల్వేల పరిధిలోని వివిధ మార్గాల్లో మొత్తం 41 రైళ్లను రద్దు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. ఒడిశా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు పలు రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేస్తున్నట్టు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు. ప్రధానంగా రద్దయిన రైళ్లలో భువనేశ్వర్, హౌరా, ఖరగ్‌పూర్, పూరీ, తదితర ప్రాంతాల నుంచి బెంగళూరు, రామేశ్వరం, సికింద్రాబాద్, తిరుపతి, షాలీమార్, మాల్దా, గౌహతి, కన్యాకుమారి, చెన్నై, గోవా తదితర ప్రాంతాలకు వెళ్ళే రైళ్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.

కాచిగూడ - తిరుపతి స్పెషల్ రైళ్లు రద్దు

బర్కత్‌పుర, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం సందర్భంగా కాచిగూడ - తిరుపతి స్పెషల్ రైలుకు ప్రయాణికుల ఆదరణ లేకపోవడంతో రద్దు చేసినట్టు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ.శ్రీధర్ తెలిపారు. ఈనెల 29, నవంబర్ 5, 12వ తేదీల్లో కాచిగూడ - తిరుపతి (07063) స్పెషల్ రైలును రద్దు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ రైలు కాచిగూడ నుంచి ఆయా తేదీల్లో రాత్రి 10.30కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.10 నిమిషాలకు తిరుపతి చేరుకుంటుందని, అయితే ప్రయాణికులకు ఇది సౌకర్యంగా లేకపోవడం వల్ల టికెట్ బుకింగ్ చేసుకోలేదని తెలిపారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి - కాచిగూడ (07064) ఈ నెల 30న నవంబర్ 6, 13వ తేదీల్లో ఈ స్పెషల్ రైలు బయలుదేరనుందని, వీటిని కూడా రద్దు చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.

అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం

సికింద్రాబాద్/రెజిమెంటల్‌బజార్/మారేడ్‌పల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇది దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. మంగళవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ ట్రస్టీ సభ్యులు కిరణ్, కిషోర్, మహేష్, ఎల్లేష్, సాయి, ఉజ్జయినీ మహాకాళి ఆలయ ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు మహేష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, తదితరులతో ఎమ్మెల్యే తలసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసినప్పటి నుంచి నేటి వరకు జరిగిన పరిణామాలపై వారు చర్చించారు. అనంతరం వేద పండితులతో, బస్తీవాసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆలయానికి పూర్వవైభవం తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం కుమ్మరిగూడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి వేద పండితులతో కలిసి వెళ్లి పూజలు చేశారు. ఈసందర్భంగా తలసాని మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేద ఎండితుల సూచనలు, సలహాల మేరకు అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, శాంతి పూజలు, హోమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తలసాని తెలిపారు. రాజకీయ ప్రమేయాలు లేకుండా బస్తీవాసుల సమక్షంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. విగ్రహప్రతిష్ఠ, పూజల తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో రాములు, సత్యనారాయణ, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, వెంకటేషన్ రాజు, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీపతి, ప్రేమ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేలా చర్యలు

- అక్రమ పార్కింగ్, రోడ్డు వ్యాపారాలపై దృష్టి
- నిబంధనలు పాటించనివారికి భారీ చలానా
- వాహనదారుల్లో కూడా క్రమశిక్షణ పెరగాలి
- పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్


ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్

నగరంలో వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతం పశ్చిమ మండలం. ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు ఇక్కడే అధికంగా ఉంటుండడంతో రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. దీంతో ట్రాఫిక్ సమస్య కూడా అధికంగానే ఉంటుంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, సంజీవరెడ్డినగర్ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసులకు కూడా పెద్ద సవాలుగా మారింది. దీనికితోడు వాహనాల పార్కింగ్, రోడ్లపై కొనసాగుతున్న చిరు వ్యాపారాలతో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు తీసుకోబోయే చర్యలపై పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ మంగళవారం ఆంధ్రజ్యోతికి వెల్లడించారు.

బంజారాహిల్స్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి)

ఇంటర్వ్యూ...

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు?

ట్రాఫిక్ ఏసీపీ: ఇటీవల అమీర్‌పేట నుంచి పంజాగుట్ట వరకు ఉన్న రోడ్లపై ఆక్రమణలు తొలగించాం. కేసులు నమోదు చేశాం. సమస్య అధికంగా ఉన్న ప్రాంతాల్లో కానిస్టేబుళ్లను నియమిస్తున్నాం. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ దారులను అభివృద్ధి చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియో రోడ్డు నిర్మాణం అయ్యాక కృష్ణానగర్, ఇందిరానగర్, జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు-5లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయి.

జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు- 45లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఏంటి?

జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి ఫిలింనగర్ రోడ్డులో రెండు వైపులా నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడేది. గతంలో ఉన్నతాధికారుల నిర్ణయం మేరకే ట్రాఫిక్ నిబంధనలను మార్చాం. చాలా ప్రాంతాల్లో సమస్య తగ్గింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు-45లో ఇటీవల సమస్య తీవ్రమైంది. మాదాపూర్, రాయదుర్గం నుంచి తీగల వంతెన మీదుగా వాహనాలు వచ్చి సాధరణ ట్రాఫిక్‌తో కలవడం, రోడ్డు సరిపోక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు-36 వైపు వెళ్లాలనుకునే వారు తీగల వంతెన కింది నుంచి వస్తే ప్రత్యామ్నాయ దారులు చాలా ఉన్నాయి. ఈ విషయంపై అగాహన కల్పిస్తున్నాం. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేలా ప్రయత్నాలు చేస్తున్నాం.

ఆపరేషన్ రోప్ ఎంత వరకొచ్చింది?

ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు ఆపరేషన్ రోప్ చాలా మంచి పరిష్కారం. దీన్ని బంజారాహిల్స్‌లో ప్రయోగించగా.. మంచి ఫలితాలొచ్చాయి. ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలకు వచ్చే వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారు. ఇదే పరిస్థితి బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-10 బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద నెలకొంది. ఈ రోడ్డులో ఫుట్‌పాత్‌ను వదిలేసి ట్రాఫిక్ పోలీసులు రెండు వైపులా తాడు కట్టారు. దీన్నిదాటి బయట పార్క్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశాం. ఇదే ప్రయోగం పంజాగుట్ట నిమ్స్ దారిలో చేయాలని సంకల్పించాం. వారం క్రితం ప్రయోగించాం. కాని స్థానిక వ్యాపారులు వ్యతిరేకించారు. మరో సారి మాట్లాడి అమలు చేస్తాం.

రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు?

ట్రాఫిక్ ఏసీపీ: రాంగ్ రూట్ డ్రైవింగ్‌ల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, శాంతి భద్రతల విభాగం పోలీసులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇది వాహన దారులకూ ప్రమాదకరమే.ఇటీవల రాంగ్ రూట్ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలను బారికేడ్లతో మూసివేశాం. జూబ్లీహిల్స్, సంజీవరెడ్డినగర్‌లో రాంగ్ రూటు డ్రైవింగ్‌లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం. ఇందులో పట్టుబడిన వారి వాహనం జప్తుచేసి కేసు నమోదు చేస్తున్నాం. భారీ చలానా వేస్తున్నాం.

ట్రాఫిక్ చలానాలపై మీ స్పందన?

ట్రాఫిక్ పెరుగుతోంది. వాహన దారుల్లో కూడా క్రమశిక్షణ పెరగాలి. అందుకే కాప్ లెస్ సిగ్నల్స్‌కు ట్రాఫిక్ విభాగం శ్రీకారం చుట్టింది. సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘన చేసిన వారి ఇంటికే చలానాలు పంపిస్తున్నాం. దీంతో సిగ్నల్స్ వద్ద చాలామంది క్రమశిక్షణతో ఉంటున్నారు.చలానాలను కట్టినవారు మరో సారి తప్పుచేయకుండా ఉండాలనేదే లక్ష్యం.

ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాలి


గణేష్ సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఓబీసీ సమాఖ్య ప్రతినిధులు

బంజారాహిల్స్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భారత్‌లో ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాలని ఓఎఫ్ఐసీసీఐ సంఘానికి చెందిన కార్యదర్శులు, సభ్యులు 'ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఓబీసీ సమాఖ్య ప్రతినిధులు సోమవారం తాజ్ కృష్ణలో ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రభుత్వ కొనుగోలుకు పారదర్శకమైన పోర్టల్‌గా జీఈఎం (గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్) ఉన్నప్పటికీ, ఓబీసీ యాజమాన్యంలోని ఎంటర్‌ప్రైజులు పరిమిత వనరులతో ప్రభుత్వ టెండర్లను సాధించడంలో కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలకు కల్పించిన ప్రత్యేక రాయితీలకు సరిసమానంగా, జీఈఎం ద్వారా ఓబీసీ యాజమాన్యంలోని ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యం కోటా కల్పించాలని కోరారు. తద్వారా సమానమైన పోటీ ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఓబీసీ యాజమాన్యంలోని వ్యాపారులకు రుణ ప్రాప్తి ముఖ్య సమస్యగా ఉందన్నారు. ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు ప్రాధాన్యం రుణ సదుపాయం కల్పించడానికి మార్గదర్శకాలు సిఫార్సు చేయాలని కోరారు. అభివృద్ధిని సులభతరం చేయడానికి, ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి తక్కువ వడ్డీరేట్లతో రుణాలు అందించాలన్నారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా జీ లక్ష్మీనారాయణ వాల్మీకి ప్రతినిధులు రామ్మోహన్ మనమాస, మణికమ్ ఠాగోర్, ప్రభాకర్ యాదవ్, జి.శ్రీధర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు



ప్రకాశ్‌నగర్‌లో ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లు అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. మంగళవారం బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుస్మిత, ఇతర అధికారులతో కలిసి ప్రకాశ్‌నగర్ రహదారిలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న పలు ఆక్రమణలను తొలగించారు. ప్రధానంగా ఎయిర్‌లైన్స్ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ముస్తాఫా హోటల్ ఎదుట రోడ్డుపై ఉన్న పాన్ డబ్బాను తొలగించారు. అనంతరం అక్కడి నుంచి సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి వరకు ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈసందర్భంగా ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ... ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకమీదట నడక దారులకు ఇబ్బందులు లేకుండా ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తామన్నారు.


- బేగంపేటలో గ్రూప్ -1 మెయిన్స్ పరీక్ష రాసేందుకు వెళ్లేవారికి ఆల్‌దా బెస్ట్ చెబుతున్న ఏసీపీ శంకర్‌రాజు, ఇన్‌స్పెక్టర్ రామయ్య

\- బేగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి)


- సింగాడి కుంటలో డ్రైనేజీ, రోడ్డు సమస్యను పరిశీలిస్తున్న వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

\- బంజారాహిల్స్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి)

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


క్రీడా పోటీలను ప్రారంభించిన నరోత్తంరెడ్డి

మారేడుపల్లి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మారేడుపల్లి కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కమిటీ చైర్మన్ నరోత్తంరెడ్డి సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కళాశాలల తైక్వాండో టోర్నమెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జయసుధ పర్యవేక్షణలో మంగళవారం ప్రారంభమైంది.

నగరంలోని 16 మహిళా కళాశాలల విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఫహీయుద్దీన్, ట్రెజరర్ సురేష్‌కుమార్, టోర్నమెంట్ సెక్రటరీ దీప్తా తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జి.ఆశన్న ఒక ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా కులవృత్తి దారులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, చెప్పులు కుట్టువారు, మేస్త్రీ, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారీదారులు, కొబ్బరి పీచు అల్లేవారు, బొమ్మల తయారీదారులు, మంగలి, పూల మాలలు అల్లేవారు, రజకులు, టైలర్, మత్స్యకారులు, వలలు తయారుచేసేవారు అర్హులన్నారు. చేతులు, పనిముట్లతో పనిచేస్తూ, కుటుంబ సంప్రదాయ వృత్తుల్లో నిమగ్నమైన హస్తకళాకారులు, వృత్తికళాకారులు పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ తేదీ నాటికి దరఖాస్తుదారుడి వయసు కనీసం 18 సంవత్సరాలు ఉండాలని, గత ఐదేళ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణం పొందకుండా ఉండాలన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే సాయం అందుతుందన్నారు.

శామీర్‌పేట్‌కు మెట్రో సదుపాయం కల్పించాలి


మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు

అల్వాల్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మెట్రోరైల్ ఫేజ్-2లో భాగంగా ప్యారడైజ్ నుంచి కొంపల్లి-మేడ్చల్ వరకు, జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్‌పేట్ వరకు మెట్రో రైల్ సదుపాయాన్ని కల్పించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంగళవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ నుంచి శామీర్‌పేట్ వరకు సింగిల్ డెక్ ఫ్లైఓవర్‌ను డబుల్ డెక్ ఫ్లైఓవర్‌గా మార్చాలని కోరారు. తనగరం మొత్తం మెట్రో విస్తరించినప్పటికీ ఉత్తరాన ఏ ప్రాంతానికి కూడా మెట్రో లేదన్నారు. ఇది చాలా అన్యాయమని, తమ ప్రాంతానికి సైతం సమన్యాయం జరగాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. అక్టోబరు 27న సీఎంతో జరిగే పీఏసీ సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సమితి ప్రతినిధులు వి.మహేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, జార్జ్, మోహన్‌రెడ్డి, చిరంజీవి, రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, గిరిధర్‌రావు, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాట్నా టీటీఎఫ్‌లో ఆకట్టుకుంటున్న బుద్ధవనం స్టాల్


బుద్ధవనం ప్రాజెక్టు స్టాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, చిత్రంలో పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో జరుగుతున్న ట్రావెల్ అండ్ టూరిజం ఫెయిర్(టీటీఎఫ్)లో తెలంగాణ పర్యాటక సంస్థ ఏర్పాటు చేసిన నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్ట్ పలువురిని విశేషంగా ఆకట్టుకుంటోంది. బిహార్ రాజధాని పాట్నాలో సామ్రాట్ కాంపెక్స్, జ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలంగాణ టూరిజం-బుద్ధవనం స్టాల్‌ను ప్రారంభించారు.

నాగార్జునసాగర్ జలాల సమీపంలోనే సుమారు 279 ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ స్థాయి పర్యాటకులను ఆకట్టుకునేందుకు అనువుగా బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసింది. పాట్నా టీటీఎఫ్‌లో బుద్ధవనం, బౌద్ధ వారసత్వ థీమ్‌పార్కుతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లాలోని పాలంపేట్‌లోని రామప్ప దేవాలయం, హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ప్రపంచ వారసత్వ స్మారక చిహ్నాలను ఈ సందర్భంగా కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సందర్శించారు. ఆయా పర్యాటక కేంద్రాల చారిత్రాత్మక ప్రాశస్త్యాన్ని తెలుసుకుని త్వరలో తెలంగాణకు రానున్నట్టు తెలిపారు. ప్రధానంగా పాలంపేటలోని రామప్ప దేవాలయం, అలంపూర్‌లోని నవబ్రహ్మేశ్వర జోగులాంబ దేవాలయాలను సందర్శించాలనుకుంటున్నట్టు తెలిపారు. తెలంగాణను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా అభివృద్ధి చేసే విషయాలపై సమగ్రంగా చర్చించేందుకు ఢిల్లీలోని తన కార్యాలయానికి రావాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిని కేంద్ర మంత్రి షెకావత్ ఆహ్వానించారు. తెలంగాణలోని అపారమైన పర్యాటక కేంద్రాలు, ప్రాంతాల విశిష్టతను రమేష్ రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణ పర్యాటక బుద్ధవనం స్టాల్‌ను ప్రారంభించి, సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా బౌద్ధ చరిత్రకారుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలంగాణలోని పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను విశ్లేషించారు. కార్యక్రమంలో పర్యాటక సంస్థ జనరల్ మేనేజర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుమరం భీంకు కొండా సురేఖ నివాళి

హైదరాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కుమరం భీం జయంతి సందర్భంగా సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో మంగళవారం మంత్రి కొండా సురేఖ కొమురం భీమ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తినిచ్చాడని తెలిపారు. కొమురం భీం ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సబ్బండ వర్గాలు ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమించేలా ప్రేరణనిచ్చాయని అన్నారు. కొమురం భీమ్ త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెద్దవాగు నదిపై కొమురం భీమ్ పేరుతో ప్రాజెక్టును చేపట్టి, ఆయన త్యాగాలను గుర్తించిందని గుర్తు చేశారు. కొమురం భీమ్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి, నియంతృత్వాన్ని తుదముట్టించి, ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కొమురం భీమ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

హోరెత్తించే శబ్దంతో సంగీతం.. పబ్‌పై కేసు

బంజారాహిల్స్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): హోరెత్తించే శబ్దంతో సంగీతం పెట్టి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పబ్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌రోడ్డు నెంబరు-38లో గ్లైనా పబ్‌లో ఈ నెల 20న అర్ధరాత్రి తర్వాత పెద్ద శబ్దంతో పాటలు పెట్టి స్థానికులకు నిద్రాభంగం కలిగేలా చేశారు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు పబ్‌లో సంగీతాన్ని బంద్ చేయించి నిర్వాహకుడు కౌశిక్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు.



మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ఆలయ పునర్నిర్మాణ, మరమ్మతు పనులను

ప్రభుత్వమే చేస్తున్నది

● మంత్రి కొండా సురేఖతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయశాఖ కమిషనర్ శైలజ రామయ్యలతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ మంగళవారం సమావేశయ్యారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయ ఘటనపై వారితో ప్రత్యేకంగా చర్చించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులు, జరగబోయే పూజా కార్యక్రమాలపై వారితో చర్చించామని, త్వరగా పూర్తి చేయాలని కోరామని శ్రీగణేష్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన ఘటనలో నిందితులను గుర్తించి ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సోమవారం ఎండోమెంట్ అధికారులతో కలిసి ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ...ఆలయ పునర్నిర్మాణ, మరమ్మతు పనులను ప్రభుత్వమే చేస్తున్నదని తెలిపారు. ఆలయ ఫౌండర్స్, బస్తీవాసులు కోరిన విధంగా అమ్మవారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని తెలిపారు. కొంతమంది రాజకీయాలు చేస్తూ బస్తీవాసులను, ఫౌండర్ సభ్యులను తప్పుదోవ పట్టేలా చేస్తున్నారని అమ్మవారి విషయంలో రాజకీయం చేయడం సబబు కాదని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో సంకి రవీందర్, బల్వంత్‌రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మల్లేష్, బద్రీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సమన్వయం

పాటించాలి

● వదంతులను నమ్మొద్దు ● ప్రస్తుతం ప్రశాంత వాతావరణం

● నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్



ఇంటర్వ్యూ...

అడ్డగుట్ట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయ ధ్వంసం ఘటనలో నార్త్‌జోన్ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇరవై నాలుగు గంటలు ఆలయ చుట్టుపక్కల పరిసరాలలో పెద్ద సంఖ్యలో పోలీసులు పహారా కాస్తున్నారు. ముత్యాలమ్మ ఆలయ ఘటనలో బస్సులపై రాళ్ల దాడి కేసులో ఇద్దరిని, అల్లర్ల కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వాతావరణం ప్రశాంతంగా ఉన్నదని, ప్రజలు వదంతులు నమ్మకుండా సమన్వయం పాటించాలని ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ సూచించారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో డీసీపీ రష్మీ పెరుమాల్ పలు విషయాలని వెల్లడించారు.

ముత్యాలమ్మ ఆలయం వద్ద ఎలాంటి చర్యలు చేపట్టారు?

సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటనలో ఎప్పటికప్పుడు పోలీసులు నిఘా ఏర్పాటు చేసి, పరిస్థితిని 24 గంటలూ సమీక్షిస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు చేశాం.

ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారా?

ముత్యాలమ్మ ఘటన తరువాత రెండు రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాం. ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులతో చర్చలు జరిపి ప్రతి రోజూ పూజలు చేసుకునేందుకు సహకరించాం. కమిటీ సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు.

ముత్యాలమ్మ విగ్రహ ధ్వంస ఘటనలో ఎంత మందిని అరెస్టు చేశారు ?

సికింద్రాబాద్ బంద్‌లో భాగంగా దాదాపు ఆరు వేలమంది పాల్గొన్నట్టు తెలిసింది. అంత మంది ఒకేసారి ఆలయానికి రావడం రెండు గ్రూపులుగా విడిపోయి ఆలయ వైపు వెళ్లడంతో ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సులపై రాళ్ల దాడి చేసిన ఇద్దరిని అరెస్టు చేశాం. బంద్‌లో పాల్గొని అల్లర్లకు పాల్పడిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశాం.

ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది?

అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అతడిని ఎప్పుడు డిశ్చార్జి చేస్తారనే విషయంలో ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు. నిందితుడి ఆరోగ్య పరిస్థితి మెరుగపడగానే అతడి నుంచి మరిన్ని వివరాలను సేకరించాల్సి ఉంది. అప్పటి వరకు ప్రస్తుతం ఆలయ ప్రాంతంలో బందోబస్తు ఏర్పాటు చేశాం.

సికింద్రాబాద్ బంద్ ఘటనలో రాళ్ల దాడిలో గాయపడిన పోలీసులు ఎలా ఉన్నారు?

సికింద్రాబాద్ బంద్ కార్యక్రమంలో భాగంగా అల్లర్ల కేసులో ఒక ఏసీపీ, మహిళా సీఐ కానిస్టేబుళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రస్తుతం వారు వైద్య పరీక్షలు అనంతరం కోలుకున్నారు. తమపై దాడి చేయడంతోపాటు మసీద్ వైపునకు వెళ్లడానికి ప్రయత్నించిన వారిని అడ్డుకున్నందుకు జరిగిన ఉద్రిక్తతలో పోలీసులూ తీవ్రంగా గాయపడ్డారు.

అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం

● త్వరలో విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక పూజలు: తలసాని



అమ్మవారి ఫొటోకు పూజలు చేస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్/రెజిమెంటల్‌బజార్/మారేడ్‌పల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇది దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ ట్రస్టీ సభ్యులు కిరణ్, కిషోర్, మహేష్, ఎల్లేష్, సాయి, ఉజ్జయినీ మహాకాళి ఆలయ ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు మహేష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, తదితరులతో ఎమ్మెల్యే తలసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసినప్పటి నుంచి నేటి వరకు జరిగిన పరిణామాలపై వారు చర్చించారు. అనంతరం వేద పండితులతో, బస్తీవాసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆలయానికి పూర్వవైభవం తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం కుమ్మరిగూడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి వేద పండితులతో కలిసి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేద పండితుల సూచనలు, సలహాల మేరకు అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, శాంతి పూజలు, హోమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తలసాని తెలిపారు. రాజకీయ ప్రమేయాలు లేకుండా బస్తీవాసుల సమక్షంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. విగ్రహప్రతిష్ఠ, పూజల తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో రాములు, సత్యనారాయణ, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, వెంకటేషన్ రాజు, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీపతి, ప్రేమ్, శ్రీహరి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో బాల్య వివాహాలకు చెక్: ఆశ్రిత సంస్థ డైరెక్టర్



సుప్రీం కోర్టు తీర్పు కాపీని చూపుతున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

పద్మారావునగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పుతో బాల్య వివాహాలకు చెక్ పెట్టొచ్చని, బాలికలకు బంగారు భవిష్యత్ లభించిందని ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజు అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం-2006ను పకడ్బందీగా అమలు చేయాలని ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పును చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు స్వాగతించాయి. మంగళవారం సికింద్రాబాద్ బోయగూడలోని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజు మాట్లాడారు. బాల్యవివాహాలు బాలికల హక్కులను హరిస్తాయని, తమ జీవిత భాగస్వామిని నిర్ణయించుకొనే స్వేచ్ఛను వారు కోల్పోతారని తెలిపారు.బాల్య వివాహాలను అరికట్టడం సమాజంలోని అందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. సుప్రీం తీర్పు బాలికల బంగారు భవిష్యత్తుకు సోపానమని, ఈ తీర్పు ఫలితంగా 2030 నాటికి చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ గా బాల్య వివాహాల నుంచి భారత్ విముక్తి పొందుతుందని అన్నారు. దాదాపుగా 200కు పైగా స్వచ్ఛంద సంస్థల కూటమిగా ఏర్పడ్డ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ద్వారా 2023-24లో దేశ వ్యాప్తంగా తాము 1.20 లక్షల బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో బాల్య వివాహాలను నిలువరించేందుకు రక్షణ, శిక్షణతోపాటు సరైన పర్యవేక్షణలు అమచేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం -2006కు తాజాగా నూతన మార్గదర్శకాలనూ విడుదల చేసిందని, ఇందులో అన్ని రాష్ట్రాలు, జిల్లాలకు చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారిని నియమించాలని, సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కలసికట్టుగా పనిచేసి బాల్య విహాల నివారణకు కృషి చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను సంపూర్ణంగా నిర్మూలించటానికి నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి, పకడ్బందీగా అమలుచేయాలని సూచించించిదని వెల్లడించారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే 1098 చైల్డ్ లైన్ నంబర్‌కు లేదా 100 కంట్రోల్‌రూమ్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఆశ్రయ్ బాల తేజస్సు సంస్థ డైరెక్టర్ నవీన్‌రాజ్, జననీ ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్.మల్లేశ్, రెయిన్‌బో ఫౌండేషన్ ప్రతినిధి క్రాంతి కిరణ్, పీహెచ్‌సీ సంస్థ ప్రతినిధి సంతోష్, ఆశ్రిత కో-ఆర్డినేటర్ మాధవి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



బాలికను చేరదీసిన ఆర్పీఎఫ్ పోలీసులు

నెక్లెస్ రోడ్ రైల్వేస్టేషన్‌లో ఉత్తరాఖండ్ బాలిక ప్రత్యక్షం

● హోంకు తరలించిన పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌కు చెందిన 16 ఏళ్ల బాలిక నగరంలోని నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్‌లో ప్రత్యక్షమైనది. నాంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సవతి తల్లి వేధింపులు భరించలేక ఉత్తరాఖండ్‌కు చెందిన 16 మైనర్ ఢిల్లీలో రైలు ఎక్కింది. మంగళవార రైలు నెక్లెస్ రోడ్డులోని స్టేషన్‌లో ఆగిన తర్వాత బాలిక దిగింది. ఎటు వెళ్లాలలో తెలియక స్టేషన్‌లో తిరుగుతుండగా, అక్కడే ఉన్న పెట్రోలింగ్ పోలీసులు బాలికను చేరదీసి వివరాలు సేకరించారు. సవతి తల్లి వేధింపుల కారణంగానే రైలు ఎక్కి వచ్చానని ఎక్కడికి వెళ్ళాలో అర్థం కావడంలేదని బాలిక చెప్పడంతో ఆర్పీఎఫ్ పోలీసులు ప్రభుత్వ హోం షెల్టర్‌కు తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ జెమ్స్ స్ట్రీట్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ జెమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహన్ని గాంధీ ఆస్పత్రి మార్చ్యూరీకి తరలించారు.

రైల్వే స్టేషన్ వద్ద మహిళ మృతదేహం



అడ్డగుట్ట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గోపాలపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోపాలపురం పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఔట్‌గేటు వద్ద గుర్తుతెలియని మహిళ మృతిచెంది ఉందని సమాచారం అందింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలు వయస్సు 40 ఏళ్లు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శామీర్‌పేట్‌కు మెట్రో సదుపాయం కల్పించాలి



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు

అల్వాల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మెట్రోరైల్ ఫేజ్-2లో భాగంగా ప్యారడైజ్ నుంచి కొంపల్లి-మేడ్చల్ వరకు, జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్‌పేట్ వరకు మెట్రోరైల్ సదుపాయాన్ని కల్పించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంగళవారం సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు సింగిల్ డెక్ ఫ్లైఓవర్‌ను డబుల్ డెక్ ఫ్లైఓవర్‌గా మార్చాలని కోరారు. నగరం మొత్తం మెట్రో విస్తరించినప్పటికీ ఉత్తరానా ఏ ప్రాంతానికీ మెట్రో సదుపాయం లేదన్నారు. ఇది చాలా అన్యాయమని, తమ ప్రాంతానికీ మెట్రో రైలు సదుపాయం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి శ్రీధర్‌బాబు వారికి హామీ ఇచ్చారు. అక్టోబరు 27న సీఎంతో జరిగే పీఏసీ సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సమితి ప్రతినిధులు వి.మహేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, జార్జ్, మోహన్‌రెడ్డి, చిరంజీవి, రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, గిరిధర్‌రావు, దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

దీపావళి, ఛత్ పండుగలకు 804 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): రానున్న దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యర్థం 804 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా పండుగలకు తెలుగురాష్ట్రాల నుంచి పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, హరియాణ, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా ఉంటుందని వివరించారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల నుంచి షాలిమార్, రక్సాల్, జైపూర్, లాల్‌ఘర్, హిసార్, గోరక్‌పూర్, షిర్డీ, దానాపూర్, నిజాముద్దీన్, కటక్, అగర్తల, సంత్రాగచ్చి తదితర ప్రాంతాలకు రైళ్లను నడుపుతున్నట్లు వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లోని మధురై, ఈరోడ్, నాగర్‌కోయిల్, కొల్లాం, బెంగళూరు, పన్వేల్, దాదర్ ప్రాంతాలకు ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్లు తెలిపారు. గతేడాది దీపావళి, ఛత్ పండుగ సీజన్‌లో 626 ప్రత్యేక రైళ్లను నడుపగా ఈ యేడు 804 ప్రత్యేక రైళ్లను నడుపడానికి ఏర్పాట్లు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నవంబర్ 30వరకు దాదాపు 6556 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు యూటీఎస్. మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లు కొనుగోలుచేసుకొనే అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

కాచిగూడ- తిరుపతి స్పెషల్ రైలు రద్దు

బర్కత్‌పుర, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కాచిగూడ- తిరుపతి స్పెషల్ రైలుకు ప్రయాణికుల ఆదరణ లేకపోవడంతో రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ.శ్రీధర్ తెలిపారు. ఈ నెల 29, నవంబర్ 5, 12వ తేదీలలో కాచిగూడ - తిరుపతి (07063) స్పెషల్ రైలును రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ రైలు కాచిగూడ నుంచి ఆయా తేదీలలో రాత్రి 10.30కు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.10 నిముషాలకు తిరుపతి చేరుకుంటుందని, అయితే ప్రయాణికులకు ఇది సౌకర్యంగా లేకపోవడం వల్ల టికెట్ బుకింగ్ చేసుకోలేదని తెలిపారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి-కాచిగూడ (07064) ఈ నెల 30న నవంబర్ 6, 13వ తేదీలలో ఈ స్పెషల్ రైలు బయలుదేరనున్నదని, వీటిని కూడా రద్దు చేసినట్లు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.

తుఫాన్ ప్రభావంతో 41 రైళ్లు రద్దు
నేటి నుంచి 27 వరకు పలుమార్గాల్లో

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): 'దానా' తుఫాన్ ప్రభావంతో తూర్పు కోస్తా, దక్షిణమధ్యరైల్వే పరిధిలోని వివిధ మార్గాల్లో మొత్తం 41 రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఒడిశా తీరప్రాంతంలో భారీవర్షాలు కురుస్తున్నందున ఈ నెల 23 నుంచి 27వ తేదీవరకు పలు రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేస్తున్నట్లు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు. ప్రధానంగా రద్దయిన రైళ్లలో భువనేశ్వర్, హౌరా, ఖరగ్‌పూర్, పూరీ, తదితర ప్రాంతాల నుంచి బెంగళూరు, రామేశ్వరం, సికింద్రాబాద్, తిరుపతి, షాలీమార్, మాల్దా, గౌహతి, కన్యాకుమారి, చెన్నై, గోవా తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.

కేసులను వెనక్కి తీసుకోవాలి: ఎమ్మెల్యే రాజాసింగ్



ముత్యాలమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): హిందు సంఘాలు, కార్యకర్తలపై పోలీసులు పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహ ధ్వంసం విషయాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొట్టే అవసరం ఏవరికీ లేదన్నారు. హిందువుల మనోభావాలను కించపరుస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయాలపై దాడులను నిరసిస్తూ బీజేపీ పిలుపు మేరకు బంద్‌లో పాల్గొన్న పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేసి, తప్పుడు కేసులు పెడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ కార్యకర్తలపై ఎందుకు లాఠీ చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ చొరువ తీసుకుని లాఠీ చార్జీ ఎందుకు జరిగింది అనే విషయాలు పరిగణలోకి తీసుకుని కార్యకర్తలపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని కోరారు.

పాట్నా టీటీఎఫ్‌లో ఆకట్టుకుంటున్న బుద్ధవనం స్టాల్



బుద్ధవనం ప్రాజెక్టు స్టాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, పక్కన పటేల్ రమేష్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో జరుగుతున్న ట్రావెల్ అండ్ టూరిజం ఫెయిర్(టీటీఎఫ్)లో తెలంగాణ పర్యాటక సంస్థ ఏర్పాటు చేసిన నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్ట్ పలువురిని విశేషంగా ఆకట్టుకుంటోంది. బిహార్ రాజధాని పాట్నాలో స్మామ్రాట్ కాంప్లెక్స్ జ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర పర్యాటక,సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలంగాణ టూరిజం-బుద్ధవనం స్టాల్‌ను ప్రారంభించారు. నాగార్జునసాగర్ జలాల సమీపంలోనే సుమారు 279 ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయస్థాయి పర్యాటకులను ఆకట్టుకునేందుకు అనువుగా బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసింది. పాట్నా టీటీఎఫ్‌లో బుద్ధవనం, బౌద్ధవారసత్వ థీమ్‌పార్కుతోపాటు యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లా, పాలంపేట్‌లోని రామప్ప ఆలయం, హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ప్రపంచ వారసత్వ స్మారక చిహ్నాలను ఈ సందర్భంగా కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సందర్శించారు. ఆయా పర్యాటక కేంద్రాల చారిత్రాత్మక ప్రాశస్త్యాన్ని తెలుసుకుని త్వరలో తెలంగాణకు రానున్నట్టు తెలిపారు. పాలంపేటలోని రామప్ప ఆలయం,అలంపూర్‌లోని నవబ్రహ్మేశ్వర జోగులాంబ ఆలయాలను సందర్శించాలనుకుంటున్నట్టు తెలిపారు. తెలంగాణను ప్రపంచస్థాయి గమ్యస్థానంగా అభివృద్ధి చేసే విషయాలపై చర్చించేందుకు ఢిల్లీలోని తన కార్యాలయానికి రావాలని కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిని కేంద్ర మంత్రి ఆహ్వానించారు. తెలంగాణలోని పర్యాటక కేంద్రాలు, ప్రాంతాల విశిష్టతను రమేష్‌రెడ్డి, బౌద్ధ చరిత్రకారుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. విశ్లేషించారు. కార్యక్రమంలో పర్యాటక సంస్థ జనరల్ మేనేజర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి: కార్పొరేటర్ శైలజ



పారిశుధ్య కార్మికుడికి రిక్షాను అందజేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్/చిలకలగూడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రోజు వారీగా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ కంది శైలజ పారిశుధ్య కార్మికులకు సూచించారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో చెత్తను తరలించే రిక్షాలను పారిశుధ్య కార్మికులకు మంగళవారం పంపిణీ చేశారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత సోమవారం జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రాంతాలలో చెత్తలేకుండా తరలించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఎప్పటికప్పుడు చెత్త తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుని, సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సూపర్‌వైజర్ యాదగిరి, రాజు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఏసీపీ



ఫుట్‌పాత్‌లపై డబ్బాలను తొలగిస్తున్న పోలీసులు

బేగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ జీ శంకర్‌రాజు హెచ్చరించారు. ఫుట్‌పాత్‌లు అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారాయని, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మంగళవారం బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుస్మిత, ఇతర అధికారులతో కలిసి ప్రకాశ్ నగర్ రహదారిలోని ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన డబ్బాలను ఆక్రమణలను తొలగించారు. ప్రధానంగా ఎయిర్‌లైన్స్ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ముస్తాఫా హోటల్ ముందు రోడ్డుపై ఉన్న పాన్ డబ్బాను తొలగించారు. అనంతరం అక్కడ నుంచి సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి వరకు రోడ్డుపై ఉన్న దుకాణాలను తొలగించారు.

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జి.ఆశన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా కులవృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, చెప్పులు కుట్టువారు, మేస్త్రీ, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారీదారులు, కొబ్బరి పీచు అల్లేవారు, బొమ్మల తయారీదారులు, మంగళి, పూలమాలలు అల్లేవారు, రజకులు, టైలర్, మత్స్యకారులు, వలలు తయారుచేసేవారు అర్హులన్నారు. చేతులు, పనిముట్లతో పని చేస్తూ, కుటుంబ సంప్రదాయ వృత్తుల్లో నిమగ్నమైన హస్త కళాకారులు, వృత్తికళాకారులు పథకంకోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ తేదీ నాటికి దరఖాస్తుదారుడి వయసు కనీసం 18 ఏళ్లు ఉండాలని, గత ఐదేళ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణం పొందకుండా ఉండాలన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే సాయం అందుతోందన్నారు.

వాటర్ మోటార్లు బాగు

గాంధీ ఆసత్రిలో నీటి సరఫరా ఫుల్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అడ్డగుట్ట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'గాంధీలో నీళ్లలేక చికిత్సలు వాయిదా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు అప్రమత్తమైయ్యారు. మంగళవారం సాయంత్రం ఆస్పత్రిలో పాడైపోయిన వాటర్ మోటార్లను అప్పటికప్పుడు బాగు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆస్పత్రిలోని ఎనిమిది వార్డులో నీటి సరఫరా కావడంతో రోగులు ఆనందం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల నుంచి నీళ్లలేక అవస్థలు పడ్డామని రోగుల సహాయకులు తెలిపారు. కొత్త మోటార్లు బిగించడంతో నీటి సమస్య పరిష్కారం అయినది. వార్తను ప్రచురించి సమస్యను పరిష్కరించిన 'ఆంధ్రజ్యోతి'కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

'ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

చిలకలగూడ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పదేళ్లుగా గత ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదని ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొమురెల్లి బాబు విమర్శించారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మృతిచెందిన ఆటో డ్రైవర్ల సంతాప సభ దూద్‌బావి కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. మరణించిన ఆటోడ్రైవర్లు నరహరి, వెంకటయ్య, రవి, సాగర్, రమేష్, నూర్‌కు వారు శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాబు మాట్లాడుతూ వివిధ కారణాలతో ఆటోడ్రైవర్లు మృతిచెందడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కార్యక్రమంలో అమరుల కుటంబసభ్యులతోపాటు ఆటో యూనియన్ నాయకులు రమేష్, చందర్, గడ్డం శీను, యాదగిరి పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్



చిలకలగూడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మెట్టుగూడ డివిజన్, ఆలుగడ్డ బావికి చెందిన బి.శ్రీనివాస్ నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.



క్రీడా పోటీలను ప్రారంభించిన నరోత్తంరెడ్డి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మారేడుపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మారేడుపల్లి కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కమిటీ చైర్మన్ నరోత్తంరెడ్డి సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కళాశాలల తైక్వాండో టోర్నమెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జయసుధ పర్యవేక్షణలో మంగళవారం ప్రారంభమైంది. నగరంలోని 16 మహిళా కళాశాలల విద్యార్థినులు పోటీల్లో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఫహీయుద్దీన్, ట్రెజరర్ సురేష్‌కుమార్, టోర్నమెంట్ సెక్రటరీ దీప్తా పాల్గొన్నారు.